క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న కమిషనర్ సుమన్‌రావు

రామగుండం: కార్పొరేషన్ 22వ డివిజన్ భీమయ్య కాలనీ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం నగరపాలక కమిషనర్ బి.సుమన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మెటీరియల్‌లో నాణ్యత తదితర అంశాలపై ఆరా తీశారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ కౌశిక లత, మాజీ కౌన్సిలర్ ఇసంపెల్లి అంజు తదితరులున్నారు.

కార్మికులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ



హెల్మెట్లతో ఉద్యోగులు, అధికారులు

గోదావరిఖని: పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓసీపీ–1 బేస్ వర్క్ షాప్‌లో కార్మికులకు ప్రాజెక్టు అధికారి రామక్రిష్ణ చేతుల మీదుగా హెల్మెట్లు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, బ్రాంచి సెక్రటరీ జక్కుల దామోదర్, భద్రాచలం, అధికారులు ఆర్.శ్రీనివాస్, ఉదయ్‌హరిజన్, నజీర్, మదన్ నాయక్, కోటయ్య, సునీల్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కరాటే శిక్షణ



శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ వడ్డెపల్లి నవీన

తరగతులు ప్రారంభం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి, ఎల్లంపల్లి కేజీబీవీలు, అబాది రామగుండం హైస్కూల్‌లో కరాటే శిక్షణ ను ప్రారంభించారు. శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శిక్షకులు, సీనియర్ కరాటే మాస్టర్స్ వడ్డెపల్లి నవీన, బోయపోతు రాము తెలిపారు.

గ్రామాలను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ రమాదేవి

జూలపల్లి: గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని మండల అధ్యక్షురాలు కూసుకుంట్ల రమాదేవి ఆన్నారు. మండలంలోని కుమ్మరికుంటలో శుక్రవారం ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించ నున్న సిమెంట్ రోడ్డు కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణంతో సత్వర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. గ్రామాలను అభివృద్ధిలో ముందుంచేందుకు ప్రభుత్వం ఎక్కువ నిధులను కేటాయిస్తోందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోశ్ రావు, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు కుంట రాజేశ్వర్ రెడ్డి, ఎక్కిరాల స్వామి ,రాంగోపాల్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

ప్రభుత్వ భూముల నుంచి మట్టి తరలించొద్దు

- తహసీల్దార్ యాకన్న

సుల్తానాబాద్: ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టి తరలించవద్దని తహసీల్దార్ యాకన్న సూచించారు. మండలంలోని నీరుకుల్లలో ప్రభుత్వ భూముల నుంచి మట్టి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు పట్టుకుని కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతి లేకుండా మట్టి తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ భూముల నుంచి మట్టి తరలించబోమని హామీ పత్రం రాయించుకుని, జరిమానా విధించి జేసీబీ, మినీ లారీని వదిలేశామని తెలిపారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

- ఆలస్యంగా సమావేశం ప్రారంభం
- సమస్యలపై పట్టించుకోవడం లేదని అధికారులపై మండిపడ్డ ప్రజా ప్రతినిధులు



ఎస్సారెస్పీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైస్ ఎంపీపీ

ముత్తారం: మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ముత్తయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం సుమారుగా గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలు శాఖలపై చర్చలు జరుగుతున్న క్రమంలో ప్రజాప్రతినిధులు అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. మండలకేంద్రంలో ఎస్సారెస్పీ కెనాల్ ఆక్రమణకు గురైందని అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు ఎస్సారెస్పీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడల్ పాఠశాలకు వెళ్లే ఆర్టీసీ బస్సును పోతారం నుంచి నడపాలని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ప్రతి సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం సర్పంచ్ మహేందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టూ టీఎంసీ రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉన్నా చెరువులకు నీరు విడుదల చేయడం లేదని అన్నారు. ఎంపీటీసీలకు నిధులు మంజూరు చేయాలని అడవిశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి అన్నారు. రేషన్ షాపుల్లో డీలర్లు ప్రజలకు బియ్యానికి బదులుగా డబ్బులు ఇచ్చి అధిక రేటుకు బియ్యం అమ్ముకుంటున్నారన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు కోరారు. మానేరుపై చేపట్టిన చెక్‌డ్యాంలు ఇంకా ఎన్నేళ్లకు పూర్తవుతాయని ఎంపీటీసీ కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 నెలలకు పూర్తి కావాల్సిన చెక్‌డ్యాం నిర్మాణం ఆలస్యం ఎందుకు అవుతుందని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో కోడిగుడ్లు చిన్నగా వస్తున్నాయని ఎంపీటీసీ అల్లం తిరుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలోపనులు ఆలస్యంగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సభా దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎంపీపీ ముత్తయ్య, జెడ్పీటీసీ స్వర్ణలత మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వేణుమాధవ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసేవ మరిచి అడ్డగోలుగా దోపిడీ

- ఏసీడీ బిల్లులతో సామాన్యుడిపై భారం
- వైఎస్సార్ పాలనలో 9 రకాల నిత్యావసర సరుకులు
- మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు



చిన్నారులతో ముచ్చటిస్తున్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలకులు ప్రజాసేవను మరచి ప్రజలను దోపిడీ చేయడమే పనిగా పెట్టుకున్నారని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలోని 5, 22 వార్డులో శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పాలనలో కరంట్ బిల్లు ఎంతవచ్చేది.. ఇపుడెంత వస్తోందని అడిగి తెలుసుకున్నారు. పెంచిన బిల్లులు చాలవని, ఏసీడీ పేరిట మరింత దోపిడీ చేస్తున్నారని మండి పడ్డారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో 9 రకాల నిత్యావసర సరుకులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇపుడు రేషన్ దుకాణాలు కేవలం బియ్యానికే పరిమితం అయ్యాయని, అవి కూడా కేంద్రం ఉచితంగా ఇచ్చే బియ్యాన్నే పంచుతున్నారన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ఇవే చివరి ఎన్నికలని, వచ్చే ఎన్నికల్లో ప్రజలకు మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాలే అధికారంలోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లయ్య, సంపత్, నాయకులు పూదరి చందు, నూగిల్ల వీరేశం, శ్రీమాన్, శ్రీకాంత్, జగదీశ్, అమిరిశెట్టి సతీష్, మహేశ్, మసూద్, కుమార్ తదితరులున్నారు.

ఘనంగా శ్రీచెన్నకేశవస్వామి రథోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చందర్

పాలకుర్తి: మండలంలోని గుడిపల్లి గ్రామశివారులోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో స్వామి వారి బ్రహోత్సవాలు ముగిశాయి. మూడురోజుల పాటు జరిగిన ఈ బ్రహోత్సవాలలో భాగంగా చివరిరోజైన శుక్రవారం రథోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ప్రత్యేక రథంలో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు కోలాట నృత్యాలతో అలరించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చందర్‌కు ఘనస్వాగతం పలికారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ రథోత్సవంలో పాల్గొని మహిళలతో కలిసి కోలాటం ఆడారు. కార్యక్రమంలో సర్పంచ్ కొప్పు పుష్పలత, ఎంపీటీసీ గంగాధర రమేశ్, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, పుట్నూర్ ఏఎంసీ చైర్మన్ అల్లం రాజయ్య, టీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్ కుమార్, అధికార ప్రతినిధి ముల్కల కొంరయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత డయాబెటిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోల్‌సిటీ: నియోజకవర్గాన్ని ఫ్రీ డయాబెటిస్ జోన్‌గా మారుస్తానని డాక్టర్ సురేంద్ర నెహ్రూ తెలిపారు.శుక్రవారం సురేంద్ర నెహ్రూ ఆస్పత్రిలో డయాబెటిస్ కేంద్రాన్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత డయాబెటిస్ పరీక్షలతో పాటు, మందులను పంపిణీ చేస్తుండడంతో డాక్టర్ సురేంద్రనెహ్రూను ఎమ్మెల్యే అభినందించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, కార్పొరేటర్లు మంచికట్ల దయాకర్, బాలరాజ్‌కుమార్, జాగృతి నాయకులు అందె సదానందం, లఘు చిత్రాల డైరెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుసాయం... పేద బిడ్డకు ప్రాణదానం

మంథని: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన దాసరి నిత్య నాలుగు రోజులుగా కిడ్నీ, లివర్ సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతోంది. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ అమ్మాయికి మెరుగైన చికిత్సకు రూ. 5 లక్షలు ఖర్చవుతుందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. తండ్రి లేని నిత్యను తల్లి కష్టపడి పోషిస్తోంది. అమ్మాయి వైద్యం కోసం దాతలు సాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. 7702040488, 897861662 నంబర్‌కు తోచిన సాయం అందించి పాప ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో శుద్ధజలం అందించే ప్లాంట్‌కు మరమ్మతుల చేయించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించడంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు చేయూతనందించారు. క్లబ్ మాజీ గవర్నర్ చిదుర సురేశ్ సూచనతో రూ.30వేలను వెచ్చించి మరమ్మతులు చేయించామని రీజినల్ చైర్‌పర్సన్ జయపాల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రేకులపల్లి శశాంక, తదితరులున్నారు.

ఇంధన వినియోగంపై దర్యాప్తు చేపట్టాలి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలోని పారిశుధ్య విభాగంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలతో పాటు ఇంధన వినియోగంపై విజిలెన్స్ విచారణ జరిపించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ నాయకులు శుక్రవారం మాట్లాడారు. పారిశుధ్య వాహనాలకు పెట్రోల్, డీజిల్ వినియోగంపై అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని సీపీఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ ఆరోపించారు. పారిశుధ్య విభాగంలోకి వాహనాలకు రోజు వారి ఆటో ట్రాలీలకు పెట్రోల్, డీజిల్ పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. డీజిల్, పెట్రోల్ ఖర్చుల పేరుతో దొంగ బిల్లులు సృష్టిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వాహనాల రిపేర్ల పేరుతో కూడా అక్రమాలకు తెరలేపుతున్నారన్నారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సీపీఐ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

కార్మికుల సమస్యలపై అదనపు కలెక్టర్‌కు మొర

రామగుండం: తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణకు సమస్యల పరిష్కారానికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న విధంగా భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పరిహారాలను పంపిణీ చేయాలని, ఈ–శ్రమ్ గుర్తింపు కార్డులను సత్వరమే జారీ చేయాలని, వలస కార్మికుల పేర్లను నమోదు చేసి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయకుండా భవన నిర్మాణ నిధులను పక్కదారి పట్టిస్తుందని ఆరోపించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే కార్మికవర్గాలతో కలిసి ఉద్యమించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు తుంగపిండి మల్లేష్, జ్యోతి, గుండు కనకయ్య, రాజేశం, టి.జ్యోతి, మల్లయ్య, హన్మయ్య, తదితరులున్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచేవరకూ పోరాటమే’



రిలే దీక్షల్లో హనుమయ్య, బీఎస్పీ నాయకులు

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వం బీసీ జనగణను చేపట్టి, రిజర్వేషన్లను 52 శాతానికి పెంచాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్ష శిబిరాన్ని శుక్రవారం సందర్శించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం దక్కాల్సిన ఫలాలను అందకుండా చేస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో బీసీలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నాయన్నారు. బీసీల రిజర్వేషన్లను 52 శాతానికి పెంచాల్సిందేనని, అప్పటిదాకా బీఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఇన్‌చార్జీ బాల కల్యాణ్ పంజా, నాయకులు శేషాద్రి, దుర్గయ్య, గోపాల్, చంద్రమౌళి, రియాజ్, శారద, శోభ, రవికుమార్, అరుణ, విష్ణు, మహేశ్, పర్శరాం, సాధిక్, రజనీకాంత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం



నియామక పత్రాలు అందిస్తున్న రాజేశం

తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా రాంచందర్

రామగిరి: మండలంలోని లద్నాపూర్‌కు చెందిన నూనె రాంచందర్‌ను తెలంగాణ ముదిరాజ్ మహాసభ రామగిరి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం శుక్రవారం తెలిపారు. మండలంలోనిసాగర్ల తిరుపతిని మండల ప్రధాన కార్యదర్శిగా, జీకే రాజును ఉపాధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు నియామక పత్రాలను శుక్రవారం వారికి అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి శేఖర్, నియోజకవర్గ ఇన్‌చార్జీలు అనవేన సదానందం, వేల్పుల సరోజన, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అనుప అంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ యూత్ కోఆర్డినేటర్‌గా వాసు

కోల్‌సిటీ: రామగుండం నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం కోఆర్డినేటర్‌గా దొమ్మేటి వాసును నియమించారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బింగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు వాసు కృతజ్ఞతలు తెలిపారు.

అభయాంజనేయ స్వామి నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాకాల గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బెబ్బర తిరుపతిచారి, కోశాధికారిగా తోటపల్లి మల్లేశ్ ఎన్నుకున్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గెలుపు

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్ ఏరియా ఆటో యూనియన్‌కు శుక్రవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎండీ.రహీం గెలుపొందాడు. ఈ ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు సమ్మానాయక్, ఎండీ.రహీం పోటీపడగా 35 ఓట్ల మెజార్టీతో రహీం ఎన్నికయ్యారు. ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రహీం పేర్కొన్నారు.

‘కంటివెలుగు’ శిబిరాలు సందర్శన



కంటిపరీక్షను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని ఓ ప్రయివేటు పాఠశాలలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కృపాబాయి సందర్శించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షా విధానంపై వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలిచ్చారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ చేరాలు, డాక్టర్ మాధురి, హెల్త్ అసిస్టెంట్ వడ్డెపల్లి సమ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలకేంద్రంలోని జీపీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసమూర్తి పరిశీలించారు. కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా, సర్పంచ్ భూర్ల సింధూజ, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, ఎంపీవో అనిల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు కుమ్మరికుంటలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు. మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో జూలపల్లిలో 151 మందికి పరీక్షలు చేసి 42 మందికి అద్దాలు ఇవ్వగా, కుమ్మరికుంటలో 154 మందికి పరీక్షలు చేసి 24 మందికి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు రత్నాకర్,లహరిక, ఏఎన్‌ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

ధర్మారం: ధర్మారం మండలంలోని దొంగతుర్తి, కొత్తూరు, మేడారం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం సందర్శించారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేయాలని, శస్త్రచికిత్సలు అవసరమైన వారి జాబితా తయారు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన డాక్టర్ గౌతమ్, హెచ్‌ఈవో రాజిరెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ఉన్నారు.

ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని కలిసి విన్నవిస్తున్న మానేరు గ్రామాల ట్రాక్టర్ ఓనర్లు

సుల్తానాబాద్: ఇసుక ట్రాక్టర్లతో ఇసుక తరలించి తాము జీవనోపాధి పొందుతున్నామని మానేరు ఇసుక ట్రాక్టర్ల ఓనర్లు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. శుక్రవారం మండలంలోని నీరుకుల్ల,గట్టెపల్లి గ్రామాల ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు సుల్తానాబాద్‌లో సమావేశమై తమ సమస్యలపై విన్నవించారు. ట్రాక్టర్లు నడవక కుటుంబాలు వీధినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమ జీవనోపాధి దెబ్బతీయకుండా సూచించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఇబ్బందులు లేకుండా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్ గౌడ్, నాయకులు నల్ల వైకుంఠం, సంతోశ్, తాజ్ పలువురు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ కూతురు నిశ్చితార్థానికి ఎమ్మెల్యే హాజరు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి కూతురు జ్యోత్స్న రెడ్డి నిశ్చితార్థం కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి, ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీలు రామ్మూర్తి, లక్ష్మణ్, ప్రకాశ్ రావు, గంట రాములు, పీఏసీఎస్ చైర్మన్లు,సర్పంచులు,ఎంపీటీసీలు వారిని ఆశీర్వదించారు.

29 న చలో జగిత్యాల

- పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి

సుల్తానాబాద్: ఈ నెల 29 న చలో జగిత్యాల చేపట్టనున్నట్లు జిల్లా పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి తెలిపారు. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అవమానిస్తూ, అభివృద్ధి పనులకు సహకరించక, మనస్తాపానికి గురి చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే సంజయ్ వెంటనే శ్రావణి కి క్షమాపణ చెప్పాలని, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 29న ఆదివారం భోగ శ్రావణి కి మద్దతుగా జగిత్యాలలోని పద్మశాలీ భవన్ కు తరలివచ్చి ఆమెకు అండగా నిలవాలని రామ్మూర్తి కోరారు.

నేడు బల్దియా అత్యవసర సమావేశం

కోల్‌సిటీ: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం 7వ జనరల్ బాడీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు నగర మేయర్ బంగి అనిల్ కుమార్ తెలిపారు. కేవలం నాలుగు అంశాలను మాత్రమే ఎజెండాలో పొందుపర్చడం గమనార్హం. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 50 శాతం నిధులు తాగునీటి కోసం ఖర్చు చేయడానికి కౌన్సిల్ అనుమతి కోసం ఏజెండాలో పొందుపరిచారు.

29న రాష్ట్ర త్రో బాల్ సర్వసభ్య సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ: ఈనెల 29న రాష్ట్ర త్రో బాల్ సంఘం సర్వసభ్య సమావేశం హైదరాబాద్ దోమలగూడ లోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యూకేషనల్ కాలేజీలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర త్రో బాల్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశం ఓదేలు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత జిల్లాలోని త్రోబాల్ సంఘం ప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని కోరారు. నూతన కమిటి , భవిష్యత్ కార్యాచరణపై పలు అంశలు చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

సస్యరక్షణ చర్యలతో పంటలు కాపాడుకోవాలి

కాల్వశ్రీరాంపూర్: రైతులు సకాలంలో సస్యరక్షణ చేపట్టి పంటలను కాపాడుకోవాలని ఏవో నాగార్జున అన్నారు. మండలంలోని పెగడపల్లిలో మొగిపురుగు ఆశించిన వరి పొలాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ముందస్తు వరినాట్లు వేసిన వరి పొలాలను మొగి పురుగు ఆశించిందని రైతులు ఆందోళన చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మొగి పురుగు నివారణకు ఎకరాకు క్లోరంటిప్రోల్ 60 ఎంఎల్ లేదా క్లోరంత్రిపోల్‌లాంబ్డా సిహాలోత్రిన్ కలిసి ఉన్న మందు 80 ఎంఎల్ స్ప్రే చేయన్నారు. క్లోరంటి ప్రోల్‌గుళికలు ఎకరానికి నాలుగు కిలోలు వేయాలన్నారు. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు. మొగి పురుగు పోయేంత వరకు యూరియా వినియోగం నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి శాఖ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.